ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్పెషల్
1

# 'హరి హర వీరమల్లు'లో ఆ ఒక్క సీక్వెన్స్.. 60 రోజుల షూటింగ్: జ్యోతికృష్ణ



పవన్ కల్యాణ్ హీరోగా నటించిన హిస్టారికల్ మూవీ 'హరి హర వీరమల్లు'. నిధి అగర్వాల్ హీరోయిన్. ఈ సినిమా ఈ నెల 24న విడుదల కానున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చిత్ర బృందం ప్రచారాన్ని వేగవంతం చేస్తోంది. ఇప్పటికే పలు ఇంటర్వ్యూల్లో పాల్గొన్న దర్శకుడు జ్యోతికృష్ణ, నిధి అగర్వాల్, నిర్మాత ఏఎం రత్నం కలిసి ఓ చిట్చాట్లో ఆసక్తికర విశేషాలు పంచుకున్నారు. ఒక సీక్వెన్స్ షూటింగ్కే దాదాపు 60 రోజులు పట్టిందని డైరెక్టర్ తెలిపారు. జ్యోతికృష్ణ మాట్లాడుతూ.. "పవన్ కల్యాణ్ ఫైట్స్ రొటీన్కు భిన్నంగా ఉంటాయి. వాటిలో మార్షల్ ఆర్ట్స్ స్కిల్ కనిపిస్తుంటుంది. ఈ సినిమాలో అలాంటివి ఆరు ఉన్నాయి. దేనికదే ప్రత్యేకం. ఓ ఫైట్ ఎపిసోడ్ను పవనే డిజైన్ చేశారు. బ్రూస్లీ 'ఎంటర్ ది డ్రాగన్'ని తలపించే భారీ ఫైట్ అది. 50 నుంచి 60 రోజులపాటు చిత్రీకరించాం. అందులో పవనే యాక్ట్ చేశారు.. డూప్స్ కాదు. ఆ సన్నివేశం చూసిన ప్రేక్షకులకు రోమాలు నిక్కబొడుచుకుంటాయి" అని పేర్కొన్నారు.

**ఈ సినిమాతో నాలో మార్పు: నిధి అగర్వాల్**

"ఈ సినిమాలోని పంచమి పాత్ర కోసం నేను గుర్రపు స్వారీ, భరతనాట్యం, కథక్ నేర్చుకున్నా. మేకప్ కోసం దాదాపు 5 గంటల సమయం పట్టేది. ఐదేళ్ల ఈ సినిమా ప్రయాణం నాలో కొంత మార్పు తీసుకొచ్చింది. ఈ మూవీకి సంబంధించి తొలిసారిగా 'కొల్లగొట్టినాదిరో' సాంగ్లో పాల్గొన్నా" అని తెలిపారు.

**పవన్ 'సత్యాగ్రహి' చేయాల్సింది కానీ: ఏఎం రత్నం**

"పవన్ కల్యాణ్ తో గతంలో 'సత్యాగ్రహి' సినిమా నిర్మించాలని ప్లాన్ చేశా. దానికి పవనే దర్శకుడు. ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకుడు. టైటిల్ ప్రకటించి, పూజా కార్యక్రమాలతో సినిమాని ప్రారంభించాం. కానీ, తర్వాత ఆగిపోయింది. 'సత్యాగ్రహి' చేసి ఉంటే సూపర్హిట్ అయ్యేది సర్' అని పవన్ తో ఇటీవల అన్నాను. ఆయన నవ్వి.. 'అవును. అది సూపర్హిట్ అయితే ఆమిర్ఖాన్లా సినిమాలు చేస్తూ ఉండేవాడిని. రాజకీయాల్లోకి వచ్చే వాడిని కాదు' అని అన్నారు" అని ఏఎం రత్నం చెప్పారు.

## 'హరి హర వీరమల్లు' నిర్మాతపై ఫిర్యాదులు



నిర్మాత ఏఎం రత్నం పై డిస్ట్రిబ్యూషన్ సంస్థలు తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎఫ్సీసీ)లో రెండు వేర్వేరు ఫిర్యాదులు చేశాయి. నైజాం డిస్ట్రిబ్యూషన్కు సంబంధించి రెండు సినిమాలకుగానూ ఒప్పందం ప్రకారం ఇవ్వాల్సిన డబ్బును ఇప్పటి వరకూ ఇవ్వలేదని ఆరోపించాయి. రత్నం నిర్మించిన 'ఆక్సిజన్' సినిమాకి సంబంధించి దాదాపు రూ. రెండున్నర కోట్ల రికవరీపై ఏషియన్ ఎంటర్ప్రైజెస్, 'ముద్దుల కొడుకు', 'బంగారం' చిత్రాలకు సంబంధించిన రూ.90 వేల రికవరీపై మహాలక్ష్మీ ఫిల్మ్స్ సంస్థలు ఫిర్యాదుల చేశాయి. రత్నం నిర్మించిన కొత్త సినిమా 'హరి హర వీరమల్లు' విడుదలకు ముందు ఆ బాకీ మొత్తం వసూలు చేయడంలో సహాయం చేయాలని అభ్యర్థించాయి. ఈ విషయంలో ఇతర డిస్ట్రిబ్యూటర్లు సహకరించాలని కోరాయి. పవన్ కల్యాణ్ హీరోగా రత్నం నిర్మించిన 'హరి హర వీరమల్లు' ఈ నెల 24న విడుదల కానుంది. ఆయన కుమారుడు జ్యోతికృష్ణ. క్రిష్ ఆ చిత్రాన్ని తెరకెక్కించారు.

రిపబ్లిక్ సినిమా CINEMA

## గాయకుడు రాహుల్ సిప్లిగంజ్కు రూ.కోటి నజరానా



గాయకుడు రాహుల్ సిప్లిగంజ్కు తెలంగాణ ప్రభుత్వం రూ. కోటి నజరానా ప్రకటించింది. ఎన్నికల ముందు రాహుల్ సిప్లిగంజ్కు రూ.10లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన రేవంత్రెడ్డి... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ. కోటి ప్రోత్సాహకం అందిస్తామని చెప్పారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు పాతబస్తీ బోనాల సందర్భంగా తాజాగా.. రూ.కోటి నజరానా ప్రకటించారు. స్వయం కృషితో ఎదిగిన రాహుల్ సిప్లిగంజ్ యువతకు ఆదర్శమని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ఓల్డ్ సిటీ నుంచి 'ఆస్కార్ వరకూ వెళ్లిన కుర్రాడంటూ రాహుల్ను 'గద్దర్' అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ కొనియాడిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి అతడికి 'గద్దర్' పురస్కారం దక్కలేదని, అతడి ప్రతిభకు తగ్గ అవార్డుగానీ, మరో ప్రోత్సాహకంగానీ ఇవ్వాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు సూచించారు. 'కాలేజ్ బుల్లోడా', 'వాస్తు బాగుందే', 'రంగా రంగా రంగస్థలానా', 'బొమ్మోలే ఉన్నదిరా పోరి', 'నాటు 'నాటు' వంటి సినిమా పాటలు, 'ఓ నా రాహులా', బోనాలు, వినాయక చవితి తదితర స్పెషల్ సాంగ్స్ రాహుల్ శ్రోతలను అలరించారు. 'రంగమార్తాండ'తో నటుడిగానూ ఆకట్టుకున్నారు.

ప్రజా రిపబ్లిక్ దిన పత్రిక
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను. ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

## చరిత్రలో నేటి ప్రత్యేకత

- క్రీ.పూ 356 : గ్రీకు దేశములోని మాసిడోనియా రాజ్యాన్ని పరిపాలించిన రాజు అలెగ్జాండర్ జననం (మరణం. క్రీ.పూ.323).
- 1837 : రేడియో టెలిగ్రాఫ్ వ్యవస్థను అభివృద్ధిచేయుటలో పితామహుడుగా ప్రసిద్ధి చెందిన గూగ్లి ఎల్మో మార్కోని మరణం (జ.1874).
- 1892 : తెలుగు కవి, జానపద, నాటక రచయిత కవికొండల వెంకటరావు జననం (మ.1969).
- 1919 : మొట్టమొదట ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన వ్యక్తులలో ఒకడైన సర్ ఎడ్మండ్ హిల్లరీ జననం (మ.2008).
- 1969 : నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపై కాలుమోపిన తొలి మానవుడు. (చిత్రంలో)
- 1972 : హిందీ చలన చిత్ర నేపథ్యగయకురాలు గీతా దత్ మరణం (జ.1930).
- 1973 : కరాటే యోధుడు, నటుడు బ్రూస్ లీ మరణం (జ.1940).–



అలెగ్జాండర్



గూగ్లి ఎల్మో మార్కోని



కవికొండల వెంకటరావు




సర్ ఎడ్మండ్ హిల్లరీ



నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్



గీతా దత్



బ్రూస్ లీ

రిపబ్లిక్ స్పోర్ట్స్

## మురళీ శ్రీశంకర్ 'సూపర్'జంప్.. పోర్చుగల్ అథ్లెటిక్స్‌లో విజయం




భారత లాంగ్ జంప్ అథ్లెట్ మురళీ శ్రీశంకర్ అద్భుత ప్రదర్శన చేశాడు. పోర్చుగల్ వేదికగా వరల్డ్ అథ్లెటిక్స్ కాంటినెంటల్ పోటీల్లో విజేతగా నిలిచాడు. అంతేకాకుండా తన అత్యుత్తమ ప్రదర్శనను నమోదు చేశాడు. శ్రీశంకర్ తొలి రౌండ్లో 7.63 మీటర్లు జంప్ చేశాడు. ఇక రెండో రౌండ్లో 7.75 మీటర్లు దూకి టాపర్ గా నిలిచాడు. ఆ తర్వాత 7.69 మీటర్లు జంప్ చేసిన అతడు.. నాలుగో రౌండ్లో ఫౌల్ అయ్యాడు. ఐదో రౌండ్లో 6.12 మీటర్లు, ఆరో రౌండ్లో 7.58 మీటర్లు జంప్ చేశాడు. దీంతో 7.75 మీటర్ల అత్యుత్తమ ప్రదర్శన చేసిన శ్రీశంకర్ విజేతగా నిలిచాడు. పోలాండ్ అథ్లెట్ పియోటర్ టార్కోవ్స్కి, ఆస్ట్రేలియాకు చెందిన క్రిస్ మిత్రెవ్స్కి రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. గాయం కారణంగా శ్రీశంకర్ గతేడాది పారిస్ ఒలింపిక్స్కు దూరమైన సంగతి తెలిసిందే.

## ఇంటి చిట్కాలు

# హెల్మెట్ పెట్టుకుంటే జుట్టు రాలుతుందని బాధపడుతున్నారా, ఇప్పుడు చెప్పేవి జుట్టుకి అప్లై చేస్తే జుట్టు రాలడం తగ్గుతుంది

ప్రజెంట్ చాలా మంది టూవీలర్‌లో జర్నీ చేస్తుంటారు. అలాంటి వారు చేసే కంప్లైంట్స్‌లో ఒకటే హెల్మెట్ పెట్టుకోవడం వల్ల జుట్టురాలుతోందని. మరి సమస్యకి ఏ టిప్స్ ఫాలో మంచిదో చెబుతున్నారు సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ జావేద్ హబీబ్.

కర్ణుడి అంతానికి అనేక కారణాలు అన్నట్లుగా జుట్టు రాలడానికి కూడా ఎన్నో కారణాలుంటాయి. అందులో ఒకటే హెల్మెట్ పెట్టుకోవడం. అలా అని హెల్మెట్‌ని పక్కనపెడితే సరికాదు. ఇది మనల్ని ప్రమాదాల నుంచి కాపాడుతుంది. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు తలని కాపాడుతుంది. కాబట్టి, అలా కాకుండా హెల్మెట్ పెట్టినప్పటికీ జుట్టు రాలకుండా ఉండేందుకు కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చని చెబుతున్నారు సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ జావేద్ హబీబ్. ఈయన కొన్ని టిప్స్‌ని షేర్ చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియోని షేర్ చేశారు. అందులో జుట్టు రాలకుండా ఉండేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా హెల్మెట్ పెట్టుకున్నప్పుడు కూడా సమస్య లేకుండా ఏం చేయాలో చెబుతున్నారు.


### హెల్మెట్ వాడితే జుట్టురాలుతుందా



హెల్మెట్ వాడడం వల్ల జుట్టు రాలుతుందని ఫేమస్ హెయిర్ స్టైలిస్ట్ జాబేద్ హబీబ్ ఎలా జరుగుతుందో చెబుతున్నారు. ఆయన చెప్పినదాని ప్రకారం, మొదటగా, హెల్మెట్ పెట్టుకోవడం వల్ల చెమట పడుతుంది. ఇది కుదుళ్ళని బలహీనపరుస్తుంది. జుట్టు రాలడానికి కారణమవుతుంది. మీరు హెల్మెట్ పెట్టేటప్పుడు, తీసేటప్పుడు జుట్టు లాగినట్లుగా అవుతుంది. దీని వల్ల జుట్టు రాలుతుంది. హెల్మెట్‌ని బట్టి కూడా జుట్టు రాలుతుంది. హెల్మెట్ చాలా గట్టిగా ఉన్నా జుట్టు లాగినట్లుగా ఉంటుంది. జుట్టు రాలుతుంది. దీనికోసం ఏం చేయాలంటే




### తలస్నానం



హెల్మెట్ వాడితే ప్రతిరోజూ తలస్నానం చేయండి. దీని వల్ల చెమట పేరుకుపోకుండా ఉంటుంది. అందుకే, చక్కగా క్లీన్ చేయండి. కంఫర్ట్‌గా ఉండే హెల్మెట్ వాడడం కూడా ముఖ్యమే. తలస్నానానికి కూడా మైల్డ్ షాంపూ వాడడం మంచిది. దీని వల్ల జుట్టుపై ఎక్కువగా ఎఫెక్ట్ పడదు. హెర్బల్ షాంపూలు వాడితే మంచిది. దీనికోసం మీరు ఎక్స్‌పర్ట్స్ సలహా కూడా తీసుకోవచ్చు.

### తలస్నానానికి ముందు




అదే విధంగా, తలస్నానం చేసే ముందు నూనె రాయాలి. దీని వల్ల జుట్టు మాయిశ్చరైజ్ అవుతుంది. డ్రైగా ఉన్న జుట్టు మీద కంటే మాయిశ్చరైజ్ ఉన్న తలపై షాంపూ చేయడం మంచిది. దీంతో జుట్టు, స్కాల్ప్ డ్రైగా మారకుండా ఉంటుంది. ముందురోజు రాత్రి కానీ, లేదంటే తలస్నానానికి గంట ముందు నూనె రాసి మసాజ్ చేయాలి.

### తలస్నానం చేశాక




తలస్నానం చేశాక జుట్టుని పూర్తిగా ఆరనివ్వాలి. తడిజుట్టుపై హెల్మెట్ పెట్టుకోవద్దు. దెబ్బతినకుండా ఉండేందుకు హెల్మెట్ పెట్టుకునే ముందు పల్చని క్లాత్ కప్పి ఆ తర్వా త హెల్మెట్ పెట్టుకోవాలి. ఇక హెల్మెట్ మనకంటూ ప్రత్యేకంగా ఉండాలి. ఒకరిది మరొకరు వాడకపోవడమే మంచిది.

### వారానికోసారి



అదే విధంగా, జుట్టు క్లీన్ చేయడమే కాకుండా వారోనానికోసారి హెయిర్ ప్యాక్స్ వేయండి. అవి నేచురల్‌వి వాడండి. అందులో అలోవెరా జెల్ ది బెస్ట్ అని చెబుతున్నారు జావెద్ హబీబ్. దీని వల్ల జుట్టు, స్కాల్ప్ మాయిశ్చర్ అవుతుంది. జుట్టు రాలే సమస్యలు తగ్గడమే కాకుండా జుట్టు షైనీగా అందంగా పెరుగుతుంది.



**గమనిక:** ఇది సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఇది ఏ విధంగానూ ఏ మెడిసిన్ లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. వీటిని పాటించేముందు మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ మీ వైద్యుడిని సంప్రదించండి. తెలుగు సమయం ఈ విషయాల్ని ధృవీకరించడం లేదు. ఖచ్చితత్వం, ప్రభావానికి సమయం తెలుగు బాధ్యత వహించదు.